ప్రేమించిన స్త్రీని పెళ్ళిచేసుకోవాలని అతను చెప్పిన కథ ఎవరిది?

# అడవిమల్లె

పొత్తూరి రమణీ రాజేంద్రవర్మ కథ

అందమైన పరిసరాలు... చుట్టూ పచ్చని చెట్లు వయస్సులో వున్న ఆడవాళ్లల్లా అందంగా వున్నాయి. కొండ వాలు మంచి వీస్తున్న గాలి చెట్లను రాసుకుంటూ వేణువు ఊదుతున్నట్లు అన్పిస్తూ వాతావరణం ప్రశాంతంగా ఆహ్లాదంగా వుంది.

"ఈ అడవిలో ఎంతసేపైనా ప్రకృతి కన్యని చూస్తూ వుండిపోవచ్చు!" స్వగతంలో అనుకున్నాడు రవి. ఫారెస్టాఫీసర్‌గా ఉద్యోగంలో చేరిన రోజే ఆ ప్రాంత పరిసరాలను పరిశీలించడానికి ఒంటరిగా తుపాకీతో బయలుదేరాడు.

చాలాసేపు అడవిలో తిరిగాడు.

రవి కొత్తగా ఉద్యోగం వచ్చింది. నరారణ్యానికి దూరంగా అడవిలో ఉద్యోగం ఎందుకో బాగా నచ్చింది. గుబురుగా వున్న అడవిని ఆనుకుని పెద్ద కాంపౌండుతో వున్న బంగళా. బంగాళా నుంచి చూస్తూంటే పాములా మెలికలు తిరుగుతూ అడవిలోకి మాయమైపోయే సన్నని కాలిబాట అతనికెంతో నచ్చాయి.

హఠాత్తుగా ఎండుటాకుల శబ్దం విన్పించింది.

ఆ శబ్దం క్రమంగా దగ్గర కావడంతో అడవి జంతువు అన్పించి తుపాకీ ఎక్కుపెట్టి అలెర్ట్ అయిపోయాడు రవి.

ఎదురుగా ఆశ్చర్యం కల్గించేలా అందమైన సుందరి. ఆమె వడకలో వయ్యారం... ఆమె పదవుల్లో పరవశించే మెరుపు.. నల్లటి తాచులాంటి పొడవైన ఆ వాల్జడలో కిలకిల నవ్వుతూ గుప్పెడు నీలాంబరాలు.. ఇవన్నీ రవిలో గిలిగింతలు రేపాయి.



“తుపాకీతో నిల్చున్నారు. నన్ను సంపేత్తారా?” ఆమె మాటల్లో వీణ మీటింది.

తుపాకీని నేలపైకి దించి ఈ లోకంలోకి వచ్చాడు రవి. “ఎవరు నువ్వు?” మెల్లగా అడిగాడు.

“మల్లి... నన్ను మల్లి అంటారు” మెల్లమెల్లగా చెప్పింది “తమరెవరు బావూ?”

‘నేనా! కొత్తగా వచ్చిన ఫారెస్టాఫీసర్‌ని’

ఆ మాట వినగానే ఆమె మొహంలో వెలుగు కన్పించింది. "తమరేనన్నమాట కొత్తగా ఒచ్చేరు... మా అయ్య నిన్నే సెప్పిండు" మెల్లగా నవ్విందామె. పద్మాల్లాం టి రెండు పెదవులు ఒక అరనిమిషం విడివడి మూసుకున్నాయి.

రవి ఆమెవైపు చూస్తూ నిల్చున్నాడు.

మల్లి కూడా అతని వైపు ఆసక్తిగా చూస్తోంది.

ఆమె కళ్ళు పెద్దవిగా, మంచులో తడిసిన ముత్యాల్లా అందంగా వున్నాయి.

"వస్తానయ్యా! గూడెంలో అయ్య చూ స్తుంటాడు!" అంటూ ముందుకు కదిలింది . అప్పుడు మల్లి చేతుల నిండుగా వున్న గాజులు విచిత్రంగా ధ్వనించాయి. వెనక్కి తిరిగి వెళుతున్న ఆ కోయ యువతి నడకని, తరగలుతరగలుగా ఆమె పిరుదులపై కదలా డుతున్న ఆమె వత్తు జుత్తుని చూస్తుండిపో యాడు. ఆ తర్వాత రవి నెమ్మదిగా తన బంగళాకి బయలుదేరాడు.

* * *

ఆ రాత్రి రవికి చాలాసేపు నిద్రపట్టలే దు.

మల్లి గురించి ఆలోచిస్తూ ఆమె వెన్నెల నవ్వుని తల్చుకుంటూ చాలాసేపు పక్కమీద పొర్లాడు. యౌవనంలో వున్న ఆమె అందం, అవయవాల పొందిక, బలమైన శరీరం రవిని ఉక్కిరిబిక్కిరి చేస్తున్నాయి.

ఆ మర్నాడు వంటవాడిని పిల్చి అడిగాడు.

పక్కనే కోయగూడెం వుందని... అందు లో యాభై ఇళ్లుంటాయని.. వారందరూ ఎంతో మంచివాళ్లని.. అమాయకులనీ ఎన్నె న్నో విషయాలు చెప్పాడు.

ఆ మర్నాడు... మరోరోజు కూడా రవి తుపాకీ పట్టుకుని అడవిలో ఒంటరిగా తిరిగాడు. మల్లి మళ్లీ కన్పిస్తుందేమోనని ఎంతోఆసక్తిగా చూసాడు. కానీ కన్పించలేదు.

ఆ తర్వాత ఓ రోజు—

జుంటుతేనె పట్టుకుని మల్లి బంగళాకి వచ్చింది. లోపలికి వచ్చి ఆమె ఇచ్చిన తేనె తీసుకుని ఆమె అభిమానాన్ని, అందాన్ని మెచ్చుకున్నాడు.

"మల్లీ! నువ్వు బాగుంటావు. అరుదైన అందం నీది. ఈ అడవిలో వుండవల్సిన దానివి కాదు".

"అదేంటయ్యా! అలా అంటావు. మా తాతలు తండ్రుల దగ్గర నుంచి ఈడనే పుట్టి ఈడనే మన్నయిపోతున్నాం!" అంది మల్లి.

రవి ఏం మాట్లాడలేదు. ఓ నిమిషం తర్వాత అడిగాడు— "మల్లీ నీకెవరూ లేరా?"

ఆమె కూడా కొద్దిసేపు ఏం మాట్లాడలే దు "మా అమ్మ నిరుడు సచిపోయింది. మా అయ్య ముసిలోడు. ఇప్పుడు మేం ఇద్దరమే వుంటున్నాం... గూడెంలో మాకెవరూ బంధువులు లేరు. కానీ అందరూ కావల్సిన వారే!"

ఆ తర్వాత ఇద్దరూ చాలా మాట్లాడుకు న్నారు.

వెళిపోతూ— "మా ఇంట్లో సరైన మగదిక్కు లేదు. అడవివస్తువులుసంతల్లో అమ్మడం.. తిండి గింజలు తెచ్చుకోవడం

కష్టంగా వుంది. రెండ్రోజుల్నుండి వంట సెయ్యలేదు అయ్య పూటుగా తాగి ఒకటే తిట్లు—'' మల్లి కళ్లల్లో ఎరుపు జీరలు. కంఠంలో మాట రాకుండా మెలిపడిన శబ్దం.

రవి లేచి చిన్న సంచిలో బియ్యం వేసి మల్లికి అందించాడు. ఆమె ముందు మొగ మాటపడింది. ఆ తర్వాత బాధపడింది. మౌనంగా మూటని ఎత్తుకుని వెళిపోయింది.

వంటవాడు ఆమె వెళ్లిందాకా తేరిపార చూసాడు.

తర్వాత లోపలికి వచ్చి ''అయ్యా! ఇలాంటోళ్ల మాటలు నమ్మబోకండి... అన్నీ ఎత్తులే...'' అన్నాడు.

రవి మాట్లాడలేదు. కుర్చీలో కూర్చుని పేపరు అందుకుని చదవడంలో మునిగిపో యాడు.

* * *

సాయంత్రం సమయంలో ఆకాశంలో మేఘాలు.

రవి జీపు తీసుకుని అడవిలోకి బయలుదే రాడు. చాలా ప్రదేశాలు తిరిగాడు. మట్టిరో డ్డుకి అడ్డంగా పడిపోయిన పెద్ద చెట్టుని చూసి జీపుని ఆపాడు.

అడవుల్లో ఎప్పుడు వర్షం పడుతుందో, ఎప్పుడు ఎండ కాస్తుందో తెలియడం కష్టం. చూస్తుండగానే మేఘాలు కమ్మాయి. ఎండ వున్నప్పుడే చీకటిగా వుండే అడవిలో మరిం త చీకటి పరుచుకుంది. చూస్తుండగానే గాలివానగా మారి వర్షం మొదలైంది.

నీటి ప్రవాహం వచ్చేస్తూంది.

రవి జీపుని వదిలిపెట్టి చెట్టు దగ్గరికి వచ్చాడు. జేబులోంచి పెన్ టార్చి తీసి వెలిగించాడు.

ఆశ్చర్యం! అక్కడ వర్షంలో తడుస్తూ మల్లి.

''మీ జీపు ఆగిపోవడం చూసి వచ్చాను. ఇంతలో వర్షం మొదలైంది!'' అందామె.

## తమిళ 'దేవత'



ఫిబ్రవరి 24వ తేదీ...తమిళనాడు ప్రజలకో పర్వదినం! ఆ రోజున రాష్ట్రంలోని అన్ని దేవాల యాలలో ఓ వ్యక్తి పేర అర్చనలు జరుగుతాయట! ఈ సంవత్సరమైతే ఆ రాష్ట్రంలోని మహిళలు చాలామంది గుడుల చుట్టూ 46 సార్లు ప్రదక్షిణలు చేశారట! ఆ రోజున మద్రాస్‌లో పూల వ్యాపారులెవరూ... పూలను ప్రజలకు అమ్మలేదట! నగరంలోని పూలన్నీ దండల రూపంలో ఓ 'దేవత' ఇంటికి వెళ్లాయట! ఇంతకీ ఆ దేవత ఎవరో మీకు తెల్సుకదూ! జయలలిత!! ఈ సంవత్సరం ఆమె తన 46వ పుట్టిన రోజును జరుపుకొందట! తమాషా ఏమిటంటే ఆమె ఆరాధ్యదైవం 'యంజీఆర్' పుట్టినరోజుకి కూడా ఇంత హడావుడి ఉండేది కాదట! దటీజ్ జయలలితాజీ!

– జూపిటర్

మల్లి తడిచిన చీరలో అందంగా కన్పించింది.

"మీరు బంగళా వదిలి చాలా దూరం వచ్చేశారు. ఈ వర్షంలో చీకటిలో తిరిగి ఎలా వెళతారు?" అమాయకంగా ప్రశ్నించిందామె.

"అదే అర్థం కావడం లేదు—" రవి.

"ఇక్కడికి కోసుదు దూరంలోనే మా గుడిసె వుంది. ఈ రాత్రి వుండి తెల్లారిన తర్వాత పోదురుగానీ—" మల్లి ఆహ్వానించింది.

రవి ఆ మాట కోసమే ఎదురు చూస్తున్నాడు— "పద" అన్నాడు. ఆమె నడుస్తుంటే అనుసరించాడు.

నల్లగా వత్తుగా వంపులు వంపులుగా వున్న ఆమె జుత్తు ఎంతో అందంగా ఆకర్షణీయంగా కన్పించింది. అందంగా వున్న ఆమె పసిమిఛాయని మరింత అందగింపు చేస్తూ నీలిమేఘంలా అన్పిస్తోంది. వెనకాల చుట్టుకున్న సిగలో తెల్లమల్లెల తాలూకు పరిమళం పరువైన యౌవనపు బరువుని మత్తుని సూచిస్తున్నాయి.

ఆ వర్షంలో తడుచుకుంటూ పావుగంట తుప్పల్ని డొంకల్ని దాటుకుంటూ వెళ్లిన తర్వాత గూడెం కన్పించంది.

మల్లి ఓ పాకలోకి దారితీసింది.

రవి అనుసరించాడు.

గుడ్డి వెలుతురు పాకంతా పరుచుకుని వుంది. ఆమె చిన్న క్రబల్ల తెచ్చి వేసింది. తడి బట్టలతోనే రవి అక్కడ కూర్చున్నాడు.

ఆమె లోనికి వెళ్లి తువ్వాలు లాంటి గుడ్డని తెచ్చి అతనికి అందించింది. రవి యాంత్రికంగా అందుకున్నాడు. ఆమె దేహంలో సౌకుమార్యం... యౌవ్వనం రెండూ స్పష్టంగా కన్పిస్తున్నాయి. చిలకాకుపచ్చ రంగు చీరలో మల్లి ఒంటిపొంపులు పొందికగా అమరివున్నాయి.

తడికతో గదిని రెండుగా వేరుచేసిన పక్కకి ఆమె వెళ్లింది. రవి ఆలోచిస్తూ కూర్చున్నాడు. పక్క నుంచి గాజుల గలగలలు బట్టలు మార్చుకుంటున్న ధ్వని విన్పించాయి. అతని నరాలలో స్వరాలు రాగాలాపన చేసాయి.

గూడెంలో విచిత్రమైన నిశ్శబ్దం.

ఆ పక్కని పొయ్యిని రాజేసిన చప్పుడు... మరో పది నిమిషాలకి మల్లి పాలగ్లాసు అందించింది. "ఈ పేదది ఇంతకన్నా ఏమీ ఇయ్యలేదు. సమయానికి అయ్యకూడ లేదు. పట్నం పోయినాడు ఎప్పటికొస్తాడో!"

అందుకున్నాడు రవి.

మల్లి కళ్లవైపు చూసాడు. ఆ కళ్లల్లో లేత ఎరుపు ఛాయలులోన అణిగివున్న కోర్కెల తీవ్రతని తెలియజేస్తున్నట్లు అన్పిస్తున్నాయి.

ఆమె తడిక తీసింది అంతే! వర్షపు జల్లు కట్టుకున్న పొడిబట్టలమీద పడింది. "ఛీ.. ఎదవ వర్షం... ముసురు పట్టేసింది" తిట్టుకుంటూ వచ్చి నులకమంచం మీద కూర్చుంది మల్లి.

గదిలో ప్రమిదలో వెలుగుతున్న దీపం మినుకుమినుకుమంటున్నది. దానిచుట్టూ పురుగులు తిరుగుతున్నాయి.

రవి ఆమె అందాలనే చూస్తున్నాడు.

ఆమె శరీరపు వంపుల్లో పెదవుల కదలికల్లో యవ్వనపు బిగి కన్పిస్తోంది.

''మల్లీ! పెళ్లి ఎప్పుడు చేసుకుంటావు?'

పెళ్లిమాట వినగానే ఆమె కొద్దిగా సిగ్గుపడింది.

''మా అయ్య ఇష్టం!'' అంది.

రవి తాగిన పాలగ్లాసు లోపల పెట్టి వచ్చి తిరిగి కూర్చుని అడిగింది— ''మీరెప్పుడయ్యా పెళ్లి చేసుకుంటారు?''

''నీలాంటి అందమైన మల్లి దొరికినప్పుడు!''

మల్లి నేలచూపులు చూస్తూ కూర్చుంది

గాలి వేగంగా వీచింది— గదిలో దీపం ఆరిపోయింది.

''మల్లీ దీపం ఆరిపోయింది!''

''మా అయ్య అగ్గిపెట్టె ఎక్కడ పెట్టేసాడో తెలీదు..'' ఆమె మాటల్లో భయం లేదు.

రవి జేబులో పెన్‌టార్చి వుంది. అయినా దానిని ఆ సమయంలో తీయదలచుకోలేదు. ఆ విషయం కూడా మర్చిపోయాడు.

చీకటిలో గాజుల శబ్దం విన్పించింది.

''మల్లీ!'' అంటూ లేచాడు రవి. ఆతనికి ఆమె శరీరం తగిలింది. తన చేతుల్లోకి తీసుకున్నాడు. ఆమె పెద్దగా అడ్డుచెప్పలేకపోయింది.


గంటలు క్షణాల్లా గడుస్తున్నాయి.

బయట వర్షం పడుతూనే వుంది.

* * *

''ఎలా వుంది కథ?'' అడిగాడు తేజ.

సోఫాలో అంత వరకు నిటారుగా కూర్చున్న నేను రిలాక్సు అయ్యాను. కాలేజి చదువు తర్వాత ఎవరి ఉద్యోగాల్లో వారు స్థిరపడ్డ మేం చాలా సంవత్సరాల తర్వాత కలుసుకున్నాం. ఒకరి విషయాలు ఒకరు మాట్లాడుకున్న తర్వాత నాలో వున్న



కథనకుతూహలంతో కథ చెప్పమనగానే తేజ ఈ కథని చెప్పాడు.

తేజ చెప్పిన కథ నాకు పెద్దగా నచ్చలేదు

"తేజా! నువ్వు చెప్పిన కథ సామాన్యంగా వుంది. ఒక ఆడ మగ, పెళ్లికానివారు ఆకర్షింపబడి ఏకం అయ్యారు. ఇది సహజమే కదా!" అన్నాను.

"నిజమే కానీ ఈ కథకి క్లయిమాక్సు ఆ ఫారెస్టాఫీసర్ ఆమెని నాగరీకంగా పెళ్లి చేసుకున్నాడు!" చెప్పాడు తేజ.

"ప్రతీ ప్రేమకథకీ పెళ్లి క్లయిమాక్స్ కాదు" అన్నాను.

తేజ ఏం మాట్లాడలేదు. ఇంతలో తలుపుతోసుకుని ఒకామెలోపలికి వచ్చింది. పట్టుచీర, చేతిలో పూలసజ్జ. "ఆమె నా భార్య!" తేజ ఆమెని పరిచయం చేశాడు. ఆమె నమస్కరించి లోపలికి వెళ్లి కాఫీలు పంపించింది.

"ప్రేమించిన కామించిన స్త్రీని పెళ్లి చేసుకోవాలి. అన్యాయం చేయకూడదు. పెళ్లి చేసుకున్న స్త్రీని ప్రేమించాలి!"

"ఏమిటి?"

నీకు చెప్పిన కథకి ముగింపు నువ్వూహించలేవు. ఫారెస్టాఫీసర్ అనుభవంతో రాసిన వాస్తవం కథ ఎందుకు కాదూ? ఇప్పుడొచ్చిన ఆమె ఎవరనుకున్నావు? అడవి మల్లి... సారీ ఇప్పుడు మల్లీశ్వరి!" అన్నాడు తేజ... రవితేజ.

★

